# మారుటోరియం సభలు • తీర్మానాలు.

**పొందూరు.**

యం. వి. నారాయణగారధ్యక్షతన సభజరిగినది.

బిల్లును వెంటనే అమలులోనికి పెట్టవలెననియు, రైతులకేగాక కార్మికులకుగూడ అమలొనరించవలెననియు, పురిటిగెడ్డ ప్రాజెక్టును నిర్మించి ఒంగోలు తాలూకా క్షామమును నివారించవలెననియు లేదా కొండవీటివాగ్ని ప్రభుత్వంవారు నిర్మూలించాలని యీ తీర్మానములు గావింపబడెను.

—రైతుసంఘ కార్యదర్శి

**తాడివారిపల్లె.**

పాతిరెడ్డిజిల్లా తాడివారిపల్లెలో తాటికొండ నరసింహనారాయణగారధ్యక్షతన 500 మందికిపైగా రైతులు సమావేశమై ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము వారి సూచనల ప్రకారం మారుటోరియం బిల్లును వెంటనే అమలు పెట్టవలెననియు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం యేర్పడవలెననియు, ప్రజల అభివృద్ధికి నిరోధకారణమగు జమీందారీపద్ధతి రద్దుచేయవలెననియు తీర్మానములు గావింపబడెను.

—ఒకవిలేఖరి.

**మడిబాకగ్రామం.**

చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా మడిబాక గ్రామంలో 6 తేదిన, శ్రీయుత శేబాక గురవారెడ్డిగారధ్యక్షతన రైతులసభ జరిగెను.

బిల్లు వెంటనే అమలు పెట్టాలనియు, రైతులందరికి వర్తింపవలెననియు, గృహపరిశ్రమలపై నాధారపడువారికి సౌకర్యము కలుగవలెననియు, తీర్మానములు గావింపబడెను.

—లే. గురవారెడ్డి.

**కందాడుగ్రామం.**

కాళహస్తి తాలూకా కందాడు గ్రామంలో 17 తేది కందాటి బత్తిరెడ్డిగారధ్యక్షతన రైతుల సభ జరిగెను. యీవన్నంది రైతులు, కార్మికులు, పరిశ్రమలపై నాధారపడువారికి వర్తించులాగున వెంటనే బిల్లు అమలుపెట్టవలెనని తీర్మానింపబడెను.

—కందాటి బత్తిరెడ్డి

**ఉప్పలపాడు.**

వెంకటగిరి ఎస్టేటు దర్శితాలూకా ఉప్పలపాడు గ్రామంలో 4 తేది మారెళ్ల సీతారామయ్య గారధ్యక్షతన రైతులు సమావేశమై క్రింది తీర్మానములు గావించిరి.

(1) జమీందారుల వత్తిడి అధికముగాయున్నందున వెంటనే మారుటోరియం బిల్లు అమలు నందుంచవలెను.

(2) రు 400లు శిస్తుకట్టు రైతులనే భేదంలేక రైతులందరికి బిల్లు వర్తించవలెను.

(3) శాసనసభవారిచే యేర్పాటుపడిన జమీన్ రైతుల విచారణ సంఘమువారు వారి విచారణ కవాశ్యముగ జరిపిన రయితులకు సాక్ష్యమిచ్చుటకు అనుకూలముగా యుండును గాన అటుల చేయవలెను. ఆంధ్రరాష్ట్ర జమీన్ రయితుల కనీసపు కోర్కెల ననుసరించి యెస్టేటులాండుచట్టు సవరింపబడవలెను.

(4) జమీందారీ పద్ధతి తొలగించుటకు అవసరచట్టములు గావింపబడవలెను.

యం. సీతారామయ్య,
గ్రామ రైతు సంఘాధ్యక్షుడు.

**జమ్ములమడక, మారెళ్లగ్రామాలు.**

దర్శిడివిజన్ జమ్ములమడక, మారెళ్లగ్రామములలో 9, 10 తేదీలలో రామదాసుశర్మగారధ్యక్షతన రైతులు సమావేశమై క్రింది తీర్మానములు గావించిరి:—

జమీందారుల డిక్రీఅమల్లు బాధ హెచ్చుగా నున్నందువల్ల మారుటోరియంబిల్లును వెంటనే అమలుపెట్టవలెను. రైతులందరికి, కూలీలకు సౌకర్యము కలుగవలెను.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుల కనీసకోర్కెల ననుసరించి ఎస్టేటులాండుచట్టు సవరింపబడవలెను.

**సూచికొండసభ.**

10 తేదిన అనకాపల్లితాలూకా సూచికొండ గ్రామంలో జమీందారీ రైతుల సంఘమహాసభ జరిగెను. కళింగకోట, విజయనగరం, చెముడు జమీందారీ రైతుల తాలూకాప్రతినిధులు 8000 మందిసమావేశమైరి. క్రిందితీర్మానములు గావింపబడెను.

(1) జమీన్‌దారీపద్ధతి తొలగవలెను.

(2) రైతుసంఘాలను ప్రతిగ్రామమున స్థాపించుటకు ప్రచారకులు ఎన్నుకొనబడిరి.

(3) మారుటోరియం బిల్లును వెంటనే అమలు జరు తేవలెనని మరికొన్ని తీర్మానములు గావింపబడెను.

## జమీందారీ విచారణ సంఘము.

**తుని యెస్టేటు రైతుల సాక్ష్యము.**

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారివల్లను, రాష్ట్ర రైతుసంఘమువారివల్లను నియమింపబడిన జమీందారీ విచారణ సంఘమునకు కార్యదర్శి అయిన శ్రీయుత రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు, శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజుగారితోను, కొరపాటి పట్టాభిరామయ్యగారి (తూ. గో. జిల్లారైతుసంఘ కార్యదర్శి)తోను, కంథంపాటి సత్యనారాయణగారి (జిల్లాకాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి)తోను కలిసి నిన్న ఉదయం 7 గంటకు తుని విచ్చేసిరి. తునితాలూకా కాంగ్రెసుకమిటీ కార్యదర్శిగానుండు శ్రీయుత వాడపల్లి కృష్ణంరాజుగారి బసలో యెస్టేటు రైతులనుండి సాక్ష్యము గైకొనబడెను. తాలూకా రైతు సంఘాధ్యక్షులైన శ్రీయుత పోల్రాజు సత్యనారాయణరాజుగారు, కార్యదర్శి కొండపల్లి జగన్నాథరావుగారు తునియెస్టేటు రైతు లనుభవించుచున్న కష్టములను వివరించిరి. ఇంచుమించు 40 గ్రామములనుండి రైతులు కూలీలు వచ్చి విచారణసంఘముయెదుట సాక్ష్యమిచ్చిరి. నీటివసతుల విషయములోను, అడవులు కొండల విషయములోను, బాయింటుపట్టాలు, బకాయీలు వసూళ్లు మొదలైనవాటి విషయములోను తునియెస్టేటు ఉద్యోగులు రైతులను పెట్టుచున్న యిబ్బందులను వారు సవిస్తరముగా తెలియజేసిరి. విచారణ పూర్తి అయినపిదపవారికి శ్రీ మందేశ్వరశర్మగారు జమీందారీ రైతుల [illegible] అవశ్యములను గురించియు కార్య[illegible] రైతుల యెదుట వుపన్యసించిరి. త్వరలో రానున్న మదరాసు ప్రభుత్వ జమీందారీ విచారణసంఘముయెదుట డిసెంబరు 30 వ తేదిలోగా ప్రశ్నావళికి సమాధానములుపంపి, అవసరమైనచో సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగానుండవలెనని రైతులను వారు హెచ్చరించిరి.

మండపల్లి వెంకటవీరయ్య.

## కాంగ్రెసు జమీందారీ విచారణసంఘం.

**సంచార వివరం.**

ప్రభుత్వ జమీందారీ విచారణసంఘమువారు తమ విచారణకవసరమైన కొన్ని కార్యక్రమములను తెలుపుచూ ఒక ప్రశ్నావళిని తయారుచేసి ప్రకటించియున్నారు. జమీన్ రైతులు సదరు ప్రశ్నావళిని తమతమ అనుభవములతో, సూచనలతో తయారుచేసి నవంబరు 30 తేది లోపల ప్రభుత్వమునకు పంపవలసియున్నారు.

ఈప్రశ్నావళిని తయారుచేయుటలో అవసరమైన సలహాల నొసంగుటకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారొక ఉపసంఘమును నియమించిరి. సంఘసభ్యులు:— ఆచార్యరంగా, వేమవరపు రామదాసుపంతులు, రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, ఆర్. వి. రామకృష్ణరాజు, ఇ. సీతారామరావు, నెల్లూరు వెంకట్రామానాయుడుగారలు,

ఈయుపసంఘమువారు యీక్రింది సంచార కార్యక్రమము ప్రకారం ఆయాప్రదేశాలకు వెళ్లి ప్రభుత్వపుప్రశ్నావళిని తయారుచేయుటకు వలయు సహాయముజేతురు. కావున ఆయాప్రాంతి జమీన్ రైతులు తమతమ విషయసామగ్రితో ఆయా సెంటర్లకు విచ్చేయగలరు.

సంచార కార్యక్రమము.

నవంబరు 18 తేది కాళహస్తి
19 ,, వెంకటగిరి
20 ,, ఒంగోలు
(నెల్లూరుసభ)
21 ,, పొదిలిసభ
(మంగాపురంలో)
22 ,, గన్నవరం
(కృష్ణజిల్లాసభ)
23 ,, ఏలూరు-తణుకు
రాత్రి కొవ్వూరు.
24 ,, కొవ్వూరునుండి
మెయిలులో
దక్షిణ విశాఖజిల్లా.
,, పగలు 12 గం॥ అనకాపల్లి
25 ఉ॥ 6 గం॥ కారులో
10 గం॥ సాలూరు
సా॥ 6 గం॥ రాజాం.
26, 27 ఉత్తరవిశాఖజిల్లా.




డాంగ్రేగారి
బాలామృతము సేవించిన బిడ్డలు
యిటుల ఆరోగ్యవంతుల గుదురు

# డాంగ్రేగారి బాలామృతము ఏమి చేయును?

**డాంగ్రేగారి బాలామృతము.**
(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

**డాంగ్రేగారి బాలామృతము.**
(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

**డాంగ్రేగారి బాలామృతము.**
(3) బిడ్డల పండ్లను సుభ్రముగనుంచును.

ప్రొప్రయిటర్లు:
కె. టి. డాంగరే అండ్ కంపెనీ,
బొంబాయి 4.

# పోలీసు జులుము తగ్గలేదు

(X)

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘసభ తీర్మానములు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశము 16 తేది డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారధ్యక్షతన మద్రాసులో జరిగి క్రింది తీర్మానములు గావించబడెను.

పాతకాలపు జిల్లాసంఘములు డిసంబరు 15 తేదిలోగా తీర్మానించుకొనవలెననియు, తేదిలో జనవరిలో జరుగు రాష్ట్రసంఘ సమావేశమునకు ఆయాజిల్లా ప్రతినిధులు హాజరు కావాలెనని తీర్మానము గావింపబడెను.

రిజర్వు అడవులపాలన ప్రజలకు నష్టదాయకముగ నున్నందున గ్రామములకు మైలులోపున ఫారెస్టు రిజర్వు ఉండరాదనియు, రిజర్వు అడవుల నుండి కంటపొదలు, ఎరువులు తెచ్చుకొనుటకు అవకాశము ఏర్పరచవలెననియు, రాష్ట్రమందంతటను పశువులకు మేతకు రుసుము గైకొనరాదనియు, యింకను ప్రజలకు లాభదాయకముగా పద్ధతులతో ఫారెస్టుపరిపాలన ప్రభుత్వంవారు సంస్కరించవలెను.

### కాంగ్రెసు మంత్రుల పరిపాలన

మద్రాసు కాంగ్రెసుమంత్రుల పరిపాలనను గురించి క్రింది తీర్మానము గావించబడెను:—

"ఈ రాష్ట్రమున కాంగ్రెసు మంత్రివర్గ పరిపాలన ఆరంభమై కొద్దికాలమే అగుటచేత రాష్ట్ర పరిపాలన వ్యవస్థయందు మార్పు కొట్టొచ్చినట్లు నిరూపించుటకు తగు వ్యవధి లేకుండెననియు కాని ఆంధ్రదేశమందలి వివిధ ప్రాంతములనుండి మాకు పంపబడిన ఫిర్యాదులు రిపోర్టులను బట్టిమాడ పూర్వమువలెనే యిప్పుడుగూడ పోలీసు జులుము జరుగుచునే యున్నదని, యితరశాఖలందలి అధికారుల వైఖరియందు గూడ ఎట్టి మార్పు కనపడలేదనియు, కానబడుచున్నదనియు, ఈ పరిస్థితులను మార్చుట అవసరము" సాధ్యమగుటచే శీఘ్రసంత త్వరలో ప్రభుత్వంవారు యీక్రింది సూచనల ననుసరించి అవసరచర్య గైకొనవలెను.

(1) పరిపాలనా సాంప్రదాయములందు మార్పు ఏర్పడినదనియు, ప్రభుత్వోద్యోగులు ఈ మార్పును గుర్తెరిగి, తదనుగుణముగ ప్రవర్తింపవలెనని ప్రభుత్వమువారొక ఉత్తరువును ప్రకటించవలెను.

(2) జిల్లాలపరిపాలన సందర్భమున జిల్లా ఉద్యోగులు ప్రజాభిప్రాయములను దృష్టియందుంచుకొని ప్రవర్తించవలెను.

(3) ఈ మార్పునకు అనుగుణముగ ప్రవర్తింపజాలని పోలీసు ఉద్యోగులను బదలాయించి నూతన ప్రదేశములందు ప్రజాభిప్రాయమునకు అనుగుణ్యముగ ప్రవర్తించుటకు వారికి అవకాశమివ్వవలెను.

(4) లంచగొండితనమును నిర్మూలింపజేయుటకు ఒక కేంద్రసంఘమును నియమింపవలెను. ఇందు స్వాతంత్ర్యప్రవృత్తులైన ఉద్యోగులు వివిధ శాఖలవారు సభ్యులుగానుండవలెను. లంచములు గూర్చిన రహస్యములు, మెళకువలు తెలిసినవారు గూడ సభ్యులుగ నుండవలెను. వీరు విజిలెన్సు కమిటీల సహాయముతో లంచగొండితనమును నిర్మూలింప చేయవలెను."

### బాట్లివాలా.

ప్రస్తుతపరిస్థితులలో రాష్ట్రమందు సౌమ్యమగు వాతావరణము కలుగజేయుటకై బాట్లివాలాగారిని వెంటనే విడుదలచేయుటకు అనుకూలమగు పరిస్థితులు యేర్పడినవి.

## మద్రాసు రాష్ట్రములో పట్టణములు—గ్రామములు.

మదరాసు రాష్ట్రములో 25 జిల్లాలున్నవి. 467 లక్షల జనసంఖ్య గలదు. వీరిలో 60 లక్షల మంది 328 పట్టణములలో నివసించుచున్నారు. 400 లక్షలమంది 55 వేలు గ్రామాలలో నివసించుచున్నారు.

| జనసంఖ్య | గ్రామములు |
| --- | --- |
| 2—5 వేలవరకు | 5000 |
| 1—2 ,, | 10,000 |
| 500—1000 మందివరకు | 10,000 |
| 500 కు లోపుగా | 30,000 |

## పశ్చిమగోదావరిజిల్లా జమీన్ రైతు మహాసభ.

ఆచార్యరంగాగా రధ్యక్షతన

24-11-37 తేది బుధవారముకొలాన తణుకు తాలూకా వేలంగి గ్రామములో శ్రీయుతులు ఆచార్య గో॥ రంగాగారి ఆధిపత్యమున జరుగును. జిల్లాలోని జమీందారీరైతులు వారివారి గ్రామములలో జమీందారులకు రైతులకు గల తగాయిదాలు గ్రామములకుగల యిక్కట్లు తెలుపు సాక్ష్యములతో సహా తప్పక దయచేయ ప్రార్థన. కాంగ్రెసువారు నియమించిన జమీందారీ విచారణ కమిటీవారు జమీందారీరైతుల కష్టములను విచారించుటకు దయచేయుచున్నారు. కాన జిల్లాలోని రైతులందరు తప్పక దయచేయవలెను. ప్రారంభోత్సవము శ్రీయుతులు వెల్లూరు జమీన్ రైతు పత్రికాధిపతులగు వెల్లూరు వెంకట్రామానాయుడు గారు జరిపెదరు.

జమీందారీ జిల్లా కమిటీ యెన్నికలు గూడా జరుగును.

సామవేదం సత్యనారాయణమూర్తి
జి॥ జ॥ రైతుసంఘ కార్యదర్శి.

## కాంగ్రెసు మంత్రులున్నా నిరంకుశ విధానం మారలేదు.

13 తేది జరిగిన చిత్తూరుజిల్లా కాంగ్రెసు కార్యసంఘమువారి సమావేశమున మద్రాసు ప్రభుత్వసిబ్బందులయందు లేశమాత్రమును మార్పు కలుగలేదనియు, అట్టిమార్పునకు బదులుగ తమ పురాతన నిరంకుశ ధోరణితోనే కార్యక్రమమును సాగించుటకు కాంగ్రెసు మంత్రులు తగు ప్రోత్సాహమును అవలంబించి యున్నారనియు అభిప్రాయము వెల్లడిచేయబడెను.

ద్వాపరయుగము

పౌరానిక ప్రణయగాధ
ఆచార్య వ్యవహారముల ఆరంభము.

రాధాకృష్ణ -
(తెనుగు)
- శ్యామసుందర్
(అరవము)

విశేష ధనమార్జించుటకు అమూల్యావకాశము.
కొలదిగా మిగిలియున్న వాటాల కొనుటకు పెట్టుబడిదారులు.
నెల జీతములపై విద్యావంతులగు నటీనటులు
శాస్త్రజ్ఞులు — కావాలి
కావాలి

ప్రతిభావంతులగు నటీనటులు
ప్రజాభిరుచికి తగినకథ
అనుభవజ్ఞుల దార్శకత్వము

ముక్తి! భక్తి!! రక్తి!!! అన్నీ

లక్ష్మీ సినీటోన్ లిమిటెడ్,
146 బ్రాడ్వే, మదరాసు.

ప్రతిచోటా ప్రతినిధులు కలరు

వివరాలకు వెంటనే వ్రాయుడు.

ఆంధ్ర బ్రాంచి : రాజమండ్రి.

